
నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం | 21 ఆగస్టు 2024 | పేజీలు 8

## ఘనంగా దోమల నివారణ ర్యాలీ




**నెల్లూరు విద్య, మేజర్‌న్యూస్ :** దోమలతో పలు జాగ్రత్తలు తీసుకోవాలని బ్రేక్ ఇన్‌స్పెక్టర్ పూర్ణ చంద్రరావు పేర్కొన్నారు. నలంద స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరు బాలాజీ నగర్‌లోని నలంద స్కూలులో 'ప్రపంచ దోమల నివారణ దినోత్సవం' జరిగింది. ఈ సందర్భంగా ప్లకార్డులతో అవగాహన కల్పిస్తూ.. బాలాజీ నగర్ నుండి జ్యోతిరావు పూలే విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు దోమల వల్ల వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, నలంద స్కూల్ డైరెక్టర్ ఫహీం, ప్రిన్సిపాల్ కెవిఎస్‌వి కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై

## ప్రత్యేక దృష్టి పెట్టండి

- భూసేకరణ, నీటి వసతి, విద్యుత్ సదుపాయాలు కల్పించాలి
- వేగంగా అనుమతులు ఇవ్వాలి
- పక్కాగా క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం అమలు
- లబ్ధిదారులకు పీఎంఈజీపీ, పీఎం సూర్యఘర్ యోజన పథకాలు అందించేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ ఆనంద్



లోపల పేజీలో

## ఫ్లెక్సీలు కట్టవద్దు..

### బొకేలు, శాలువాలు, టపాసులు వద్దు

**నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



8 లో

## విజిలెన్స్‌లో.. ఆయన రూటే సపరేటు



రూ.కోట్లలో ప్రభుత్వ ఆదాయానికి గండి

- రెండు ట్యాక్స్‌లతో కొనసాగుతున్న వైనం
- ఏళ్ళ తరబడి డెప్యుటేషన్ పేరుతో తిష్ట

**ఆయనో ఉన్నతాధికారి.. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వానికి పన్నులు చెల్లించని వారిని గుర్తించి తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించాలి. కానీ విజిలెన్స్‌లో జీఎస్టీ అధికారి రూటే సపరేటు.. ఈ అధికారికి రెండు రకాల ట్యాక్స్‌లు ఉంటాయి. పర్సనల్ ట్యాక్స్, గవర్నమెంట్ ట్యాక్స్. అతనికి పర్సనల్‌గా ట్యాక్స్ చెల్లిస్తే.. ప్రభుత్వానికి కట్టవలసిన అవసరం లేదు. కాదని ఎదురు తిరిగితే.. అదనపు ట్యాక్స్‌లతోపాటు పెనాల్టీలు కూడా పడతాయి.**

ఇదీ నెల్లూరులోని విజిలెన్స్ కార్యాలయంలో ఓ అధికారి పరిస్థితి. .

*నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :*

నెల్లూరులోని విజిలెన్స్ కార్యాలయంలో ఓ అధికారి డెప్యుటేషన్‌పై వచ్చి ఇక్కడ తొమ్మిదేళ్ల నుండి విధులు నిర్వహిస్తున్నారు. ఏళ్ళ తరబడి ఇక్కడే పాతుకుపోయి ఉన్నాడు. ఆయన జీఎస్టీ శాఖకు చెందిన అధికారి. జీఎస్టీ చెల్లించని వారి వివరాలు తెలుసుకొని, ఆ షాపులు, కంపెనీలపై తనిఖీలకు వెళ్తాడు. అతనికి పర్సనల్ ట్యాక్స్ చెల్లిస్తే.. అవి జేబులో వేసుకుని తిరిగి వచ్చేస్తాడు. ఎదురు మాట్లాడితే ప్రభుత్వపరంగా విధించాల్సిన జీఎస్టీ ట్యాక్స్ కంటే అదనంగా వేస్తాడు. ఇటీవల బంగారు షాపులపై దాడులు చేసి.. అనుకూలంగా ఉన్నవారి దగ్గర డబ్బులు తీసుకుని జేబులో వేసుకుని, రూల్స్ మాట్లాడిన వారికి రూ.లక్షల్లో జరిమానా విధించారు. బంగా రు షాపులు, విల్లాలు తనిఖీలు చేసి ఈయన చెప్పిన విధంగా విని, వారు చెల్లించిన ఆమ్యామ్యాలతో జేబు నిండితేనే ఫైల్ కదులుతోంది. లేకుంటే లేదన్న విమర్శ వస్తుంది. ఇదంతా ఓ పక్క కోణం అయితే.. మరో కోణం వేరు. విజిలెన్స్ కార్యాలయంలోనే రాత్రి 8 తర్వాత ఆ సారు.. ఆయనకు అనుకూలంగా ఉన్న వారితో బారు ఓపెన్ చేస్తాడు. ఇది ప్రభుత్వ కార్యాల యమా.. బారా.. అనేలా ఉంటుందంటే ఆశ్చర్యం కలగకమానదు. ప్రభుత్వ కార్యాలయంలోనే మద్యం సేవిస్తున్నా.. పట్టించుకునే వాళ్లే లేరన్నది తోటి ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు.

### డెప్యుటేషన్ అంటే ఐదేళ్లు మాత్రమే..

డెప్యుటేషన్ అంటే ఐదేళ్లు మాత్రమే ఉంటుందని, కానీ ఇతను మాత్రం 9 ఏళ్లుగా విజిలెన్స్‌లోనే కొనసాగుతుండటంపై కొసమెరుపు. గత 5 ఏళ్లలో ఇతని ఆగడాలెన్నో.. ఇతని అవినీతికి ఎందరో అమాయకులు బలి పశువులయ్యారు. 9 ఏళ్లుగా ఇతను చేసిన అవినీతి అంతా ఇంతా కాదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇతని అవినీతి గురించి పూర్తి ఆధారాలతో మరో కథనంలో..

## మెడికల్ విద్యార్థిని హత్య దారుణం




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కోల్కత్తాలో మెడికల్ విద్యార్థిని అత్యాచారం, ఆపై హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయగిరి పట్టణంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తులు ప్రదర్శిస్తూ నినాదాలతో ర్యాలీ చేపట్టారు. ఈ ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, ప్రజాస్వామ్యవాదులంతా దీనిని ఖండించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. నాయకులు రోజ్దార్ మన్సూర్, కాకు వెంకటయ్య, బకీరు జాషువా, షేక్ ఎండీఖాజా, మన్సూర్ అలీ, బాలగురవయ్య పాల్గొన్నారు.

## అటకెక్కిన 'సంక్షేమం'

**నిరుపేద, పేద విద్యార్థులకు ఏర్పాటు చేసిన సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి అటకెక్కిందని చెప్పవచ్చు. పలు వసతి గృహాలు శిథిలావస్థకు చేరినప్పటికీ వాటిలో విద్యార్థులకు చేకూరే మౌలిక సదుపాయాలు కూడా కరువవడంతో ఈ దుస్థితి నెలకొనడమే అందుకు నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వం నా ఎస్సీ.. నా ఎస్టీ.. నా బీసీ.. వారి అభివృద్ధి నా ధ్యేయం.. అంటున్న తరుణంలో కనీసం వారికి కేటాయించిన వసతి గృహాల్లో సమస్యలు కూడా నెరవేర్చక పోవడం కూడా విడ్డూరంగా ఉంది. అందుకు నిదర్శనం జిల్లాలోని మర్రిపాడు మండలంలో ఉన్న వసతి గృహాలే..**



- వసతి గృహాల్లో తీరని సమస్యలు
- శిథిలావస్థలో భవనాలు
- నిరుపయోగంగా మరుగుదొడ్లు
- మూలన చేరిన నీటి శుద్ధి యంత్రాలు
- అవస్థలు పడనున్న విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :**

సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన చిన్నారుల చదువుల కోసం మండల కేంద్రాలు పట్టణాలు నగరాలకు వస్తే.. వసతి పరంగా అవస్థలు ఎదుర్కోకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలను ప్రారంభించింది. తల్లిదండ్రులపై ఎటువంటి భారం మోపకూడదని ఉదయం అల్పాహారం రాత్రి భోజనంతో పాటు నెలవారి కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వాలు చెల్లిస్తూ వస్తున్నాయి. సదుద్దేశంతో నెలకొల్పిన సంక్షేమ వసతి గృహాల గురించి విద్యార్థులు ఉండే భవనాలు శిథిలావస్థకు చేరిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలలతో పాటు వసతి గృహాల్లోనూ నాడు - నేడు ద్వారా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని రాష్ట్ర ప్రభుత్వం తొలుత స్పష్టం చేసింది. 2023 డిసెంబర్‌కు వసతి గృహాల రూపురేఖలు మారుస్తారని పేర్కొంది. ఇందుకు అనుగుణంగా ఉత్తర్వులు కూడా ఇచ్చిన ఆచరణలో మాత్రం అమలు కాలేదు. కేవలం

-మిగతా 2లో

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టండి

- భూసేకరణ, నీటి వసతి, విద్యుత్ సదుపాయాలు కల్పించాలి
- వేగంగా అనుమతులు ఇవ్వాలి
- పక్కాగా క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం అమలు
- లబ్ధిదారులకు పీఎంఈజీపీ, పీఎం సూర్యఘర్ యోజన పథకాలు అందించేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో వేగంగా పరిశ్రమలు స్థాపించేందుకు అన్నిశాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్ కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న భారీ పరిశ్రమలకు అన్ని అనుమతులు, భూసేకరణ, నీటివసతి, విద్యుత్ మొదల్కెన సదుపాయాలు వేగంగా కల్పించేందుకు అన్నిశాఖల అధికారులు కృషి చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి సాధ్యమని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఈ దిశగా కమిటీ సభ్యులు పనిచేయాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు పనులు త్వరగా మొదలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు వస్తున్న దరఖాస్తులను నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. దరఖాస్తులను ఎందుకు తిరస్కరిస్తున్నారో ఆయా పరిశ్రమల నిర్వాహకులకు తెలిపి, రెక్టిఫికేషన్ చేయించి మళ్లీ ఆయా పరిశ్రమల నిర్వాహకుల చేత దరఖాస్తులు పెట్టించాలని అధికారులకు సూచించారు. క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం ద్వారా అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఎన్ని యూనిట్లు పనిచేస్తున్నాయి? అవి ఇళ్లల్లో ఉన్నాయా? దుకాణాల్లో ఉన్నాయా, ఎంత మంది పనిచేస్తున్నారు వంటి వివరాలు సేకరిస్తూ సర్వే చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, ఆయా పథకాలను అందించి వారు మరింత ఆర్థికంగా వ్యాపారాన్ని వృద్ధి చేసుకునేందుకు సహకరించాలన్నారు. ఇళ్లల్లో యూనిట్లు నిర్వహిస్తున్న లబ్ధిదారులకు 300 యూనిట్ల వరకు ఎపిఎస్‌పిడిసిఎల్ ద్వారా ఉచిత విద్యుత్ అందించే ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం, యూనిట్ల విస్తరణ, మరొక యూనిట్ స్థాపనకు పిఎంఈజిపి పథకాన్ని బ్యాంకర్లతో మాట్లాడి అందించాలని సూచించారు. అర్హుల్కెన లబ్ధిదారులందరికి పిఎంఈజిపి పథకం వర్తించేలా లబ్ధిదారుల సర్వే చేసి ఎంతమేర రుణం అవసరమో తెలుసుకుని దరఖాస్తు చేయించాలన్నారు. రెడిమెడ్స్, గోల్డ్, ఆఫ్‌సెట్, వెబ్‌ప్రింటింగ్, నోట్‌బుక్ తయారీ క్లస్టర్ లబ్ధిదారులను ఎంపిక చేసి ఖాదీ విలేజ్ ఇండస్ట్రీయల్ బోర్డు, జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిఎం సుధాకర్, ఎపిఐఐసి జడ్ఎం విజయరత్నం, డిపివో సుస్మిత, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, సోమశిల,కండలేరు ప్రాజెక్టుల ఎస్ఈలు ఎంవి రమణారెడ్డి, బివి రమణారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ రాజశేఖర్, ఉపకార్మికశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఒక గొప్ప వ్యక్తి ఆశయాలను ముందుకు నడిపిస్తే

# ఇంతటి ప్రేమ అభిమానమా..




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జన్మదిన సందర్భంగా నెల్లూరు సిటీ గాంధీ బొమ్మ వద్ద అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓ వ్యక్తిని అభిమానిస్తే ఎంతగా ఆరాధిస్తారో మా జన సైనికులను చూస్తే తెలుస్తుంది.. అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ బాటలో సామాన్యుడికి అండగా ప్రశ్నించే గొంతుకకు జనసేన పార్టీని వేదికగా పంచికున్నందుకు వస్తున్న ఆదరణ చిరస్మరణీయం అభిమానం, అనురాగం పంచుకోవడానికి రక్తం పంచుకుని పుట్టక్కర్లేదు.. అన్నయ్య ఆశయాలు, లక్ష్యాలకు తోడుగా నడిస్తే కూడా చాలని వేలాది జన సైనికులకు వీర మహిళలు నిరూపించారు. పార్టీ తరఫున నిలబడ్డందుకు అభినందనలు తెలపడం సంతోషంగా ఉందన్నారు. జనసేన పార్టీ నెల్లూరు జిల్లాలో బలంగా వినపడుతుందంటే దానికి ఏ ఒక్కరూ కారణం కాదు పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు దానికి మద్దతుగా నిలుస్తున్న జన సైనికులు, వీర మహిళలేనని, ఈ అభిమానం ఈ వేడుక జన సైనికులకు, వీర మహిళల అంకితం అన్నారు. నామినేటెడ్ వస్తే పదవుల్లో నిలబడతాం, సేవ చేస్తాం.. లేకపోతే ప్రజల సమస్యల కోసం కలబడతాం.. నా జనసైనికులు, వీర మహిళలు చూపిస్తున్న ఆదరాభిమానాల కంటే ఏవీ గొప్పవి కాదన్నారు. జిల్లాలో జనసేన పార్టీ తరఫున ఏ సమస్యకు వచ్చినా అండగా జనసేన నాయకులు అందరూ నిలబడుతామని తెలియజేస్తూ.. ఈ వేడుకను నిర్వహించిన ప్రతి జన సైనికుడికి వీర మహిళకి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.







# అటకెక్కిన సం'క్షేమం'

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రచార ఆర్భాటం కోసమే ఇటువంటి ప్రకటనలు ఇచ్చారు తప్ప మరో ఉద్దేశం లేదని పలువురు ఎద్దేవా చేస్తున్నారు. జిల్లాలో ఎస్సీ 73, ఎస్టీ 15, బీసీ 98 వసతి గృహాలు ఉన్నాయి. ఈ వసతి గృహాలు చాలా వరకు శిథిలావస్థకు చేరుకుని దర్శనమిస్తున్నాయి. అయినా సంబంధిత అధికారులు కానీ, ప్రభుత్వం కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. కనీసం సెలవు దినాల్లోనైనా మరమ్మతులు చేస్తారనుకుంటే అది కూడా కరువైంది. దీంతో అతి కొద్ది రోజుల్లో వసతి గృహాల్లోకి రానున్న విద్యార్థులకు తిప్పలు తప్పవనే చెప్పవచ్చు. ఉదాహరణకు మర్రిపాడు మండలాన్ని తీసుకుంటే మండల పరిధిలో మూడు ఎస్సీ, ఒక బీసీ వసతి గృహాలు ఉన్నాయి. మర్రిపాడు బాలుర, కంపసముద్రం బాలుర ఎస్సీ వసతి గృహాలు శిథిలావస్థకు చేరాయి. ఆ వసతి గృహాలను సందర్శిస్తే.. ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోవాల్సిందే. స్లాబులు పెచ్చులూడి దర్శనమిస్తుంటాయి. వర్షాకాలంలో ఉరుస్తుంటాయి. సరిగా కిటికీలు తలుపులు లేవు. ఇకపోతే మరుగుదొడ్లు నిరుపయోగంగా మారి దిష్టిబొమ్మల్లా ఉన్నాయి. దీంతో విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఆరు బయటకు వెళ్తున్నారు. దీంతోపాటుగా నీటి శుద్ధి యంత్రాలు మూలనపడ్డాయి. ఫలితంగా క్యాన్ వాటర్‌ను ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ క్యాను వాటర్‌ను కూడా ఆ వార్డెన్లు విద్యార్థుల చేతనే మోపిస్తున్నారు. ఓ పక్క స్లాబ్ పెచ్చులూడి పడుతుంటే, ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు గడపాల్సిన పరిస్థితి నెలపొంది. కనీసం వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కూడా కరువవడంతో విద్యార్థులు సంఖ్య కూడా గణనీయంగా ప్రతి ఏడాదికి తగ్గుముఖం పడుతుంది. మర్రిపాడు ఎస్సీ బాలుర వసతి గృహంలో గత మూడేళ్ల క్రితం వందకు పైగా విద్యార్థుల సంఖ్య ఉండేది. ప్రస్తుతం 50 కూడా లేకుండా తగ్గుముఖం పట్టింది. కారణం సమస్యల వలయం. అందువలన ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న భవనాలను సందర్శించి వాటికి మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు మరమ్మతులు కూడా చేయించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.





# నలుగురు మృతుల కుటుంబాలకు 'కంచి' ఆర్థికసాయం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన నలుగురి కుటుంబాల వారిని నిత్యాన్నదాత, శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి 10వేల రూపాయలవంతున 40వేల రూపాయలను అందజేశారు. గత 15నెలల క్రితం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఔట్‌పేషెంట్లు, వారి సహాయకులు, ఇన్‌పేషెంట్ల సహాయకులు దాదాను ఆరేడువందలమందికి ప్రతినిత్యంత ఉచితం అత్యంత రుచికరమైన భోజనాన్ని సమకూరుస్తున్న పరమేశ్వరరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఆజన్మాంతం నిర్విరామంగా కొనసాగిస్తామని ప్రకటించి అందుకుగాను హాస్పిటల్ ప్రాంగణంలో దాదాపు 65లక్షల రూపాయలతో భవనం కూడా స్వంతనిధులతో నిర్మించారు. దాంతోపాటు ఆయన సామాజిక సేవా కార్యక్రమాలు తమ స్వంత గడ్డపై అందించాలని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి 10వేల రూపాయల వంతున స్వంత నిధులు అందించేలా గత 9నెలలక్రితం ప్రారంభించి కొనసాగిస్తున్నారు. ఆయన స్వంత నిధులతోనే ఒక కైలాస రథయాత్ర వాహనాన్ని, నాలుగు శవశీతలపేటికలను కూడా సమకూర్చారు. నిత్యం జనాలు ఇబ్బందిపడుతున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద, నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై నెల్లూరుపాళెం కూడలి వద్ద తాగునీటి సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాజాగా ఇటీవల మృతిచెందిన 4వవార్డు పరిధిలోని పసుపులేటి వేణు కుటుంబాన్ని, 9వవార్డుపరిధిలో రాగివెంకటమ్మ, పోకూరి లక్ష్మిమ్మ, కుటుంబాలను, 8వవార్డు పరిధిలోని పఠాన్ నసీబా కుటుంబాన్ని, కంచి పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయాన్ని అందజేశారు. కంచిపరమేశ్వరరెడ్డి అందిస్తున్న సామాజికసేవలు అమోఘం, అత్యంత ప్రయోజనకరం, అభినందనీయం అని సర్వత్రా కొనియాడుతున్నారు. ఆర్థికసాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరెడ్డి సేవానిరతిని కొనియాడి ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** మాతా శిశు మరణాలను తగ్గించడానికి నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో మాతా శిశు మరణాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు జిల్లాలో సంభవించిన ఆరు మరణాల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. హై రిస్క్ ఉన్న కేసులను ముందుగానే గుర్తించి ఆధునిక వసతులున్న జీజీహెచ్ లాంటి పెద్ద ఆసుపత్రులకు తరలించాలన్నారు. చివరి నిమిషంలో పిహెచ్‌సిల నుండి పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయడంవల్ల ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉండదన్నారు. అదేవిధంగా మొదటిసారి చెకప్‌కు వచ్చినప్పుడే ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు లను పరిశీలించి, ఆయా కార్డులు లేనివారికి ఇప్పించుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పీహెచ్సీ, సిహెచ్సి స్థాయిలోనే పేషంట్ వివరాలను అభ యాప్ లో నమోదు చేయుటకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మాతా శిశు మరణాలు సంభవించినప్పుడు ఆయా కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించి తప్పనిసరిగా పోస్ట్ మార్టం చేయుటకు కృషి చేయాలన్నారు. ఈ విషయమై వైద్యాధికారులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా సరైన రక్త నిల్వలు అందుబాటులో ఉండేట్లుగా చూసుకోవాలని, అవసరమైతే రెడ్ క్రాస్ సంస్థతో మాట్లాడి ప్రతినెల రక్త సేకరణకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పెంచలయ్య, డిసిహెచ్‌ఎస్ రమేష్ నాథ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ సిద్దా నాయక్ పాల్గొన్నారు.

# ఓపెన్ ప్లాట్స్ పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ మంగళవారం నగరంలోని పొదలకూరు రోడ్డు, ఎఫ్‌సీఐ గోదాములు, వేపదొరువు, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లోని ఓపెన్ లే అవుట్ ఖాళీ స్థలాలను పరిశీలించారు. నగర పాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలను ప్రజాప్రయోజనాల నిమిత్తం అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రయివేటు ఖాళీ స్థలాల్లో నిర్వహణ లేకుండా ముళ్ళ కంపలు పెరిగిపోయి, వర్షపు నీటి మురుగు నిల్వతో దోమల ఎదుగుదలకు కారణభూతమవుతున్న స్థలాల యజమానులను గుర్తించి శుభ్ర పరుచుకునేలా నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాలు అసాంఘిక శక్తులకు, పందులకు ఆవాసంగా మారుతున్నాయని, స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారని కమిషనర్ తెలిపారు. అనంతరం స్థానిక అల్లీపురం డంపింగ్ యార్డును తనిఖీ చేశారు. యార్డు నిర్వహణ, రీ సైక్లింగ్ విధానాలు వంటి అన్ని అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానిక వెంకటేశ్వర పురంలోని పశువుల సంత ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ పారిశుధ్య నిర్వహణ పనులను క్రమంతప్పకుండా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఈ.ఈ సంజయ్, డీఈ సురేష్, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, సర్వేయర్ సోమేశ్వర్ రావు, ఉద్యాన శాఖ ఏడీ ప్రదీప్ కుమార్, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ ప్రజావేదిక



**జలదంకి, మేజర్‌న్యూస్ :** స్థానిక మండల కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజా వేదికను మంగళవారం నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలోని 17 పంచాయితీలో 10.68 కోట్లతో ఉపాధి హామీ పనులు జరిగాయి. క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం మంగళవారం సామాజిక తనిఖీ బహిరంగ విచారణలో 25 లక్షలు రికవరీ చేశారు. ఈ పనులు తనిఖీ చేసి సామాజిక బృందాలు గురించి అవతలపై ప్రిసైడింగ్ ఆఫీసర్ విజయలక్ష్మి సమీక్షించారు. పంచాయతీల వారీగా పనుల్లోని అవకతవకలు కొలతల తేడాలను నమోదు చేసుకుని రికవరీలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, క్వాలిటీ కంట్రోల్ అధికారి ఈ ఈవేణుగోపాల్, ఎస్‌ఆర్‌పి నీలకంఠ, ఏపీఓ శ్యామల, ఎంపీడీవో ఇన్‌చార్జ చంద్రశేఖర్, డిఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,పాల్గొన్నారు.

# పాఠశాలలో పుట్టినరోజు వేడుకలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** తూర్పు బోయమడుగుల మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పావులూరి మోహిత్ రామ్ 11వ పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సంద ర్భంగా మోషిత్ రామ్ 11వ పుట్టినరోజు పాఠశాలలో కేక్ కట్ చేసి 120 మంది విద్యార్థిని విద్యార్థులకు పూతరేకులు పంచి పెట్టినారు మోహిత్ రామ్‌కు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పుట్టినరోజు శు భాకాంక్షలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, స్థానిక తెలుగుదేశం పార్టీ గ్రామ బూత్ కన్వీనర్ పావులూరి పుల్లయ్య, సీనియర్ నాయకుడు బాలయ్య, యువ నాయకుడు నారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు విద్యాసంస్థల బంద్

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కొన్ని కుల, విద్యార్థి సంఘాలు, బుధవారం విద్యాసంస్థలకు బంద్ పిలుపునిచ్చాయి. పలు పాఠశాలలో కళాశాలలో బుధవారం సెలవు ప్రకటించారు.

# పోలీసు శాఖకు 3 బొలేరో వాహనాలు బహుకరించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీసు కార్యాలయం వద్ద 29 లక్షల విలువ గల 3 బొలెరో వాహనాలను ఎస్పీకి స్వయంగా అందించిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అందించారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు రేయింబవళ్ళు పనిచేస్తుంటారు. వారికి మంచి వాహనాల అవసరం ఉందన్నారు. ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లాలో విజయవంతంగా శాంతిభద్రతలు పరిరక్షణ కొరకు, సీఎస్ఆర్ నిధుల ద్వారా పోలీసులకు కావాల్సిన అత్యవసర సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామన్నారు. మీ తోడ్పాటుతో జిల్లా ప్రజలకు మరింత ఉత్సాహంగా సేవ చేస్తామని, భవిష్యత్‌లో కూడా మరింత సహాయ, సహకారాలు అందించాలన్నారు.



# ఘనంగా ప్రపంచ దోమల దినోత్సవం

**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** సర్ రోనాల్డ్ రాస్ 1897లో అనాఫిలిస్ ఆడ దోమ ద్వారా మలేరియ వ్యాధి మానవులలో వ్యాపిస్తుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సికింద్రబాద్‌లో కనుగొన్నారు. ప్రపంచ దోమల దినోత్సవంగా డబ్ల్యూహెచ్‌ఓ గుర్తించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఎం.పెంచలయ్య మాట్లాడుతూ.. సర్ రోనాల్డ్ రాస్ బ్రిటిష్ వైద్యుడు, శాస్త్రవేత్త వీరు మలేరియా 1897లో ఒక దోమ యొక్క జీర్ణాశయంతర ప్రేగులలో మలేరియా జీవిని ఆయన కనుగొన్నాడు. ఆయన మలేరియా దోమల ద్వారా వ్యాపిస్తుందని రుజువు చేశాడు. ఈ వ్యాధిని ఎదుర్కొనే పద్ధతికి పునాది వేశారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి కనుక ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. అనంతరం నెల్లూరు జిల్లా మలేరియా అధికారిణి పట్టణంలోని పీఎంఆర్ హైస్కూల్లో మంగళవారం అవగాహన కార్యక్రమం, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దోమలు పట్టకూడదు - దోమలు కుట్టకూడదు అంటే దోమల వృద్ధిని లార్వా దశలోనే గుర్తించి నిర్మూలించాలని అన్నారు, వారానికి ఒకసారి తప్పనిసరిగా ఫ్రైడే డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాలలో వృథాగా ఉన్న నీటి నిల్వలను మట్టితో కప్పి, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. మురుగు కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రపరచే విధముగా చూసుకోవాలని అన్నారు. దోమలు కుట్టకుండా ప్రజలందరూ తప్పనిసరిగా దోమతెరలు వాడాలని, పగటి పూట దోమలు కుట్టకుండా పొడువాటి దుస్తులతో ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కపాటిపాలెం వైద్యాధికారి కళ్యాణ్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ మలేరియా అధికారి నాగార్జున రావు, పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్యాంసన్ బాబు, పట్టణ రిజర్వ్ సబ్ యూనిట్ అధికారి జయరాం, సచివాలయం మహిళా ఆరోగ్య కార్యకర్త ప్రతిమ, ఆశా కార్యకర్త మాధవి తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి విరాళం



**కావలి, మేజర్‌న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో విజయం సాధించిన విషయం అందరికీ తెలిసినదే. చంద్రబాబు నాయుడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయకముందు ఎన్నికల ప్రచారంలో సూపర్ సిక్స్ పథకాలను మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత సూపర్ సిక్స్ పథకాల్లో అన్న క్యాంటీన్ ఒక పథకం. పేద ప్రజలకు కడుపునిండా మూడు పూట్ల కడుపు నింపాలి అనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ పథకాన్ని ప్రారంభించారు. అలాగే ఎవరైనా అన్నదానాలకి స్వచ్ఛంద సేవా సంస్థలకి అన్న క్యాంటీన్‌కి విరాళాలు ఇచ్చి కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు అనే అంశాన్ని దృష్టిలో ఉంచుకొని, సెప్టెంబర్ రెండో తేదీన డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కావలి నియోజకవర్గం లోని పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కావలి పట్టణ అధ్యక్షులు పోబ్బసాయివిటల్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు అలా శ్రీను జనసేన పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు నాగార్జున కార్యదర్శి ప్రవీణ్ కుమార్, 13వ వార్డు ఇన్‌చార్జ్ రామాంజ నేయులు, 40 ఇంచార్జి మధు, అహ్మద్ వీరం దరూ కలిసి రెండో తేదీన ఉదయం టిఫిన్, మధ్యా హ్నం భోజనం, సాయంకాలం భోజనం, మొత్తం సుమారు 1200 మంది పేదలకు ఉచితంగా అందించే విధంగా క్యాంటీన్ ఇన్చార్జి రమేష్‌కి మంగళవారం నగదును అందజేశారు.

# రాజుపాలెం పాఠశాలలో శుభ్ దిన్ భోజన్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు పంచాయతీ రాజుపాలెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం శుభ్ దిన్ భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దొమ్మరాజు అనురాధ దాతృత్వంతో విద్యార్థులకు ప్రత్యేక వంటకాలతో విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఎంతో ఆనందంగా విందు భోజనాన్ని ఆరగించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ దాతలు చేపడుతున్నటువంటి సేవా కార్యక్రమాలను చేసుకొని విద్య పట్ల శ్రద్ధ చూపాలని పాఠశాల ఉపాధ్యాయులు కలిశెట్టి రాజేంద్ర కుమార్ విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు కూడా శ్రద్ధ చూపాలని వారు కోరారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆ విషయాన్ని గమనించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు విద్యను అభ్యసించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రికెట్ సామాగ్రి వితరణ

▶ అదానిఫౌండేషన్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం పోర్టు అదాని ఫౌండేషన్ సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కృష్ణపట్నం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు పేదలక సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కృష్ణపట్నం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు క్రికెట్ క్రీడా సామాగ్రిని పంపిణీ చేసింది. స్కూలు హెడ్మాస్టర్ సరళ సమక్షంలో ఈ సామాగ్రిని విద్యార్థులకు ఇచ్చారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి రాజేష్ రంజన్ మాట్లాడారు. ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడ రంగంలో బాగా రాణించి స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# డీవీఎస్ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి డీవీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరంలో సుమారు 250 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లకు సంబంధించిన తగు సూచనలు జాగ్రత్తలు ఇచ్చారు. అవసరమైన విద్యార్థులకు కంటి అద్దాలను సూచించారు. అనంతరం కంటి వైద్యులు డాక్టర్ సందీప్ మాట్లాడుతూ.. కళ్ళు మానవ శరీర భాగాల్లో ప్రధానమైనదని వారు తెలిపారు. కాబట్టి కంటిని జాగ్రత్తగా చూసుకోవాలని వారు తెలిపారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుదీర్ నాయుడు మాట్లాడుతూ.. నేటి ప్రపంచంలో సెల్ఫోన్ కళ్ళను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలిపారు. నేటి సమాజంలో చిన్న వయసులోనే కంటి చూపు మార్పులు తెలిసిన విషయమే ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థులు తమ కళ్ళను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. కంటి వైద్య నిపుణులు వారి సూచనలు సలహాలు తీసుకొని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అలాగే పిలవంగానే కళాశాలకు విచ్చేసిన వైద్యం ఇప్పుడు డాక్టర్ సందీప్‌కి, ఈ క్యాంపు కార్యక్రమం ఏర్పాటు చేసిన మార్కెటింగ్ మేనేజర్ కె.రాంబాబుకు, పిఆర్‌ఓ వెంకటేష్ కరస్పాండెంట్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ

# దోమల దినోత్సవం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండలంలోని చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ నాగ వినూత ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ.. సర్ రోనాల్డ్ రాస్ బ్రిటిష్ వైద్యుడు శాస్త్రవేత్త మలేరియా జీవిని కనుగొన్నాడని తెలిపారు ఈ సందర్భంగా సర్ రోనాల్డ్ రాస్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రమణ పీహెచ్సీ పీహెచ్ఎన్ వి.జ్యోతి, సబ్ యూనిట్ అధికారి షేక్ ఖాదర్ బాషా, ఎంపిహెచ్ ఈఓ షేక్ షఫీ, సూపర్వైజర్ వి.సలోమి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు

# అర్బన్ హెల్త్ సెంటర్లను తనిఖీ



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని పలు అర్బన్ హెల్త్ సెంటర్లను మంగళవారం జిల్లా వైద్యశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నెల్లూరు జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబి ఆఫీసర్ డాక్టర్ ఎస్ కే ఖాదరవల్లి రైతు బజార్ రోడ్డు, కిసాన్ నగర్, పీసీ నాయుడు స్ట్రీట్ అర్బన్ హెల్త్ సెంటర్స్‌ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ఏ విధంగా జరుగుతుందో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. యుపీహెచ్ సీ పరిధిలో జరుగుతున్న టీబి పరీక్షలు అండ్ టి బి రోగులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. దీనికి సంబంధించి యుపీహెచ్ సీ స్టాఫ్‌కి కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిబి ట్రీట్మెంట్ సూపర్వైజర్ యు.వేణుగోపాల్, టీబీహెచ్వీ శివకుమార్, యూపీహెచ్ఎస్సి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచండి

**-డ్వామా ఇన్‌చార్జ్ పీడీ శ్రీనివాసులు**



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెం చాలని డ్వామా ఇన్చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ బలసాని శ్రీనివాసులు సూచించారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఏపీవోలు, ఈసీలు, టీఏలు, ఎఫ్ఎలతో క్లస్టర్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్దేశించిన కూలీల లక్ష్యాలను అధిగమించేలా సిబ్బంది నిబద్ధతతో పని చేయాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఈనెల 23న జిల్లాలోని 721 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్దేశించిన విధంగా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ గ్రామసభల్లో లక్షాలను, రాజీలేని అంశాలపై చర్చించి పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలన్నారు. అలాగే నూతన పనులు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయడంతోపాటు జరిగిన పనులను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ గాయత్రీదేవి, ఎంపీడీవో దేవరకొండ ఈశ్వరమ్మ. ఏపీవోలు శ్రీనివాసులు, సుభాషిణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాలో 10,500 హెక్టార్ల లక్ష్యం :** 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 10,500 హెక్టార్లలో బిందు, తుంపర్ల సేద్యం సాగు లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఏపీఎంఐవోపీ ప్రాజెక్టు డైరెక్టర్ బలసాని శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రైతు సేవా కేంద్రం-1లో రైతులు, వీఏఏలు, వీహెచ్చీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందు, తుంపర్ల సేద్యం కోసం ప్రభుత్వం జిల్లాలో రూ.76.57 కోట్లు ఖర్చు చేయనుం దన్నారు. అర్హులైన రైతులు సమీప రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో 6వేల హెక్టార్లలో రైతులు రిజిస్ట్రేషన్ చేసుకొన్నారని, సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖాధికారిణి జయశ్రీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ పేట జనసేన నేత అక్బర్ బాషాకు సన్మానం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆత్మకూరు నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసింది. ఈ మేరకు ఏఎస్ పేట మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన ఏఎస్ పేట మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సయ్యద్ అక్బర్ బాషాను ఆత్మకూరు జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసిన మండల అధ్యక్షులు నాయకుల సన్మాన సభలో ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఏఎస్ పేట జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్ బాషాను జనసేన పార్టీ ఆత్మకూరు ఇంచార్జ నలిశెట్టి శ్రీధర్ శాలువా కప్పి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సభ్యత్వ నమోదుకు సహకరించిన అబీద్, భాను చంద్ర, చంద్ర రెడ్డి, రియాజ్, హరి, ప్రతీ ఒక్కరికీ మనస్ఫూర్తిగా పేరు పేరుతో ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అక్బర్ బాషా తెలిపారు. భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ నలిశెట్టి శ్రీధర్ నాయకత్వాన్ని బలపరచడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# మౌమితకి న్యాయం జరగాలని జనసేన్ నిరసన ర్యాలీ



**సంగం, మేజర్‌న్యూస్ :** కొల్‌కత్తాలో ట్రైనీ డాక్టర్ మీద జరిగిన రేపు అటెంప్ట్ దాడిని నిరసిస్తూ సంగంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేయటం జరుతుంది. డ్యూటీలో ఉన్న ట్రైనీ డాక్టర్‌ను అతి కిరాతకంగా హింసించి, అత్యాచారం చేసి చంపివేసిన కిరాతకుడిని అంతే కిరాతకంగా కఠినమైన శిక్షను వేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ ఘటన జరిగి ఇన్ని రోజులు అవుతున్న అక్కడ ఉన్నటువంటి మమత బెనర్జీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గు మాలిన చర్య దీనికి బాధ్యత వహిస్తూ మమత బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇటువంటి ఘటనలు జరగకుండా కఠినమైన శిక్షలు కఠినమైన చట్టాలు వెంటనే అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని ఆడ బిడ్డలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుకుంటున్నామన్నారు. మౌమితకి వెంటనే న్యాయం జరగాలని అలా జరగని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తా రోకోలు చేయటానికి వెనకాడమని నిందితులు ఎవరైతే ఉన్నారో బహిరంగంగా ఉరి తీయాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగం మండల జనసేన నాయకులు మావిళ్ల ఆనంద్ రావు, గుమ్మలపాటి మదన్ కుమార్ యాదవ్, రామిశెట్టి సతీష్, మద్యల హేమసాగర్, కమతం భరత్ రెడ్డి, మబ్బు సాయి, యశ్వంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిమ్మును ప్రారంభించిన వైద్యురాలు నళిని పద్మ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక వెంగళరావు నగర్‌లోని పోలీస్ పెట్రోల్ పెట్రోల్ బంక్ సమీపంలో ఏర్పాటు చేసిన జగన్ క్రంచ్ జిమ్ అధునాతనమైన పరికరాలతో కావలి పట్టణ ప్రజల వ్యాయామం చేసి ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ జిమ్మును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి పట్టణ వైద్యశాల వైద్యులు హాజరయ్యారు. జిమ్మును వైద్యురాలు నళిని పద్మా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనిషి జీవితంలో ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరి అని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరు కూడా రోజుకి ఒక గంట పాటు వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఈ జిమ్మును నిర్వహించడం చాలా సంతోషకరమని జగన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉష, ప్రమీల వైద్యులు, జిమ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటింటా సర్వే చేపట్టాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మండలంలోని బూత్ లెవల్ అధికారులు ఈనెల 20 నుంచి అక్టోబరు 18వ తేదీ వరకు ఇంటింటా సర్వే చేపట్టాలని తహసీల్దారు సుభద్ర పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో బీఎల్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటింటా సర్వేలో భాగంగా 18 ఏళ్లు నిండిన వారు ఓటుహక్కు దరఖాస్తు చేసుకొనేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే డోర్ నెంబర్ జీరో ఉన్న వాటిని సరిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ జహీరాఖాన్, సీనియర్ అసిస్టెంట్ సందానీ, వీఆర్వోలు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణపై అవగాహన ర్యాలీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యఆరోగ్య సిబ్బంది మంగళవారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా ఉదయగిరి పట్టణంలో అవగాహన ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి శివకల్పన ఆగస్టు 20న ప్రపంచ దోమల నివారణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. మలేరియా దోమకాటు వలన వస్తుందని సర్రెనాల్డ్ రాస్ ప్రయోగాల వల్ల ధృవీకరించడంతో ఆయనకు నోబుల్ పురస్కారం వచ్చిందన్నారు. ఆయన్ను ప్రతిఒక్కరు గుర్తు చేస కోవాలన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి నౌషాదబాబు, సీహెచ్వ శివకుమారి. ఆరోగ్య పర్యవేక్షకులు భోగ్యం వెంకటేశ్వర్లు, చెన్నయ్య, అంకమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలపై రైతులకు అవగాహన




**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని సౌత్ ఆములూరు, ముంగలదొరువు, మరియు, కొత్తపాలెం గ్రామాల్లోని, రైతు భరోసా కేంద్రాలలో, మంగళవారం జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో, రైతాంగానికి భూసార పరీక్షలు, సేంద్రీయ ఎరువుల ఆవశ్యకత, రసాయనిక ఎరువుల వాడకం తగ్గింపు, వరి యాజమాన్య పద్ధతులపై వనరుల కేంద్రం ఏవోలు, జి.మాధురి, యు.గీతా కుమారి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వరిలో యాజమాన్య పద్ధతులు, పోషక విలువలు, పచ్చ రొట్టె వాడకం విషయాలను విపులీకరించారు. నెల్లూరు జిల్లాలోని అన్ని మండలాలలో ఆయా ప్రాంతాలకు అవసరమైన, వ్యవసాయ సూచనలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలలో పంచాయితీ కార్యదర్శి విజయదుర్గ, వీఏఏ సిహెచ్ కావేరి, ఆములూరు రైతులు పాల్గొన్నారు.

# మండుటెండల్లో ప్రజలదాహార్తిని తీరుస్తున్న 'కంచి'



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై నెల్లూరుపాళెం కూడలి వద్ద స్థానిక నిత్యాన్నదాత, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి మండుటెండల్లో అల్లాడుతున్న ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. అనేక సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న, స్తానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోజుకు దాదాపు 700మందికి అన్నదానం అందిస్తూ నిత్యాన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిస్తున్న పరమేశ్వరరెడ్డి ప్రజల దాహార్తిని, ఇబ్బందిని గమనించి అత్యంత భారీ సేవా కార్యక్రమంగా త్రాగునీటి సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ బస్టాండువద్ద తాగునీటి సౌకర్యం కల్పించలేదు. దాంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణీకులు దాహార్తితో అల్లాడుతుండేవారు. నెల్లూరుపాళెం కూడలివద్ద నిత్యం నలుమూలల నుండి రాకపోకలు సాగించే ప్రయాణీకులు కూడా తాగునీటి సమస్యతో సతమతమవుతుండేవారు. ఈపరిస్థితిని నేరుగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలిలో త్రాగునీటి సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు బస్టాండువద్ద మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. మున్సిపల్ బస్టాండువద్ద రోజుకు 2వేలమంది త్రాగునీటిని, 500మంది సగటున మజ్జిగను పొందుతూ తమ దాహార్తిని తీర్చుకుంటున్నారు. నెల్లూరుపాళెం వద్ద రోజుకు 1500మంది తాగునీటిని పొందుతున్నారు. బాగా ఇబ్బందికరంగా ఉన్న రెండు ప్రధానకేంద్రాల్లో బృహత్తర తాగునీటి సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించి దాహార్తిని తీర్చుతున్న కంచి పరమేశ్వరరెడ్డి సేవానిరతిని సర్వత్రా కొనియాడుతున్నారు. అనేక ప్రజాసంఘాలవారు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# 'గార్లపాటి' ఔదార్యం



- పేద విద్యార్థులకు కార్పోరేట్ విద్యయోగం
- ప్రతిభా విద్యార్థులకు 79లక్షల స్కాలర్‌షిప్‌లు
- మరో నలుగురికి త్వరలో పంపిణీ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడుకు చెందిన మాజీ ఉప మండలాధ్యక్షుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి మెంబర్, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, ఆయన సోదరులు ల్యాంకో కంపెనీస్ మేనేజింగ్‌డైరెక్టర్ అండ్ వైస్ చైర్మన్, ఫౌండేషన్ చైర్మన్ గార్లపాటి భాస్కరనాయుడు, ల్యాంకో చెన్నై శాఖ పర్యవేక్షకులు గార్లపాటి సుబ్బారావులు తమ ఔదార్యంతో ప్రతిభ చూపే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తూ వారు కార్పోరేట్ విద్య పొందేలా చేస్తుండగా అనేకమంది పేద, మధ్యతరగతి విద్యార్థులు కూడా గార్లపాటి స్కాలర్‌షిప్‌లు పొంది నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ అభ్యశించారు. గార్లపాటి సోదరులు తమ దాతృత్వం, ఔదార్యం, సేవానిరతిలతో కోట్లాది రూపాయల స్వంత వ్యయంతో అనేక సామాజికసేవా కార్యక్రమాలను 2005 నుండి కొనసాగిస్తున్నారు. దాదాపు 1.2కోట్ల రూపాయలు వెచ్చించి తమ స్వగ్రామం కరటంపాడులోని తాము అభ్యశించిన జికెఎన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు మౌళికవసతులు, విద్యా ఉపకరణాల పంపిణీ, టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు సమకూర్చుతున్నారు. గ్రామంలో వాటర్‌ప్లాంటు ఏర్పాటు చేసి అందరికీ సురక్షిత తాగునీటిని ఉచితంగా అందిస్తూ ప్రజల ఆరోగ్యం కాపాడుతున్నారు. దాంతోపాటు ఒక మొబైల్ వైద్య వాహనం, సిబ్బందిని ఏర్పాటు చేసి 12గ్రామాల్లో రోజుకొకటి, రెండు గ్రామాల్లో ఉదయం వేళ వైద్యసేవలు, మందులు ఉచితంగా స్వంత నిధులతో అందజేస్తూ ప్రతినిత్యం ఉదయం, సాయంత్రం కరటంపాడులో ప్రజలకు వైద్యసేవలందిస్తున్నారు. గ్రామంలో పాఠశాల, పంచాయతీకార్యాలయం తదితరాలకు ప్రహరీగోడలు, శ్మశానాలకు దాదాపు 28లక్షల వ్యయంతో ఆదునీకరణ, నియోజకవర్గం స్థాయిలో తరచూ వికలాంగుల శిబిరాలు ఏర్పాటు చేసి వందలాది మందికి వివిధ ఉపకరణాలను అందజేస్తుంటారు. వీటన్నింటితోపాటు తమ స్వగ్రామం కరటంపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి ఏటా విద్యార్థులకు ఉచితంగా 2జతల యూనిఫారం దుస్తులు, అవసరమైనన్ని లాంగ్‌నోటుపుస్తకాలు పంపిణీ చేస్తుంటారు. దాంతోపాటు ఈ పాఠశాలలో చదువుతూ 10వతరగతిలో 9.5జిపిఏ సాధించి ప్రతిభ చూపిన విద్యార్థులకు నారాయణ, శ్రీచైతన్య తదితర కార్పోరేట్ కాలేజిల్లో ఇంటర్ చదువుకునేందుకు ఏడాది 50వేల రూపాయలవంతున ఒక్కో విద్యార్థికి 1లక్షల రూపాయల స్కాలర్‌షిప్‌ను అందజేస్తుంటారు. 2005నుండి గత ఏడాదివరకు 79మంది విద్యార్తులకు 79లక్షల రూపాయలు స్కాలర్‌షిప్ మొత్తం అందజేశారు. ఈదపా 550మార్కులు సాధించిన మరో నలుగురు విద్యార్థులకు త్వరలో స్కాలర్‌షిప్‌లు అందజేయనున్నారు. గార్లపాటి సోదరులు చేస్తున్నా సామాజికసేవలు, స్వంతనిధులు కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక మౌళిక వసతులు కల్పించడం పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ విద్యవైద్యం, ఆరోగ్యం పెంపొందించే ప్రోత్సాహకాలను స్వంత నిధులతో అందిస్తుండడం పట్ల వారికి కృతజ్ఞతాభివందనాలు తెలుపుతున్నారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగుకు గార్లపాటి సోదరులు 4.5లక్షల రూపాయల స్వంత నిధులతో ఒక ట్రాక్టరును కూడా సమకూర్చి తమ ఔదార్యం చాటుకోవడంతో పాటు జన్మభూమికి అన్నివిదాలా తమవంతు సహాయసహకారాలందించాలన్న లక్ష్యం రుజువుచేశారు. గార్లపాటి సోదరుల సేవానిరతిని ఆత్మకూరు ప్రాంత ప్రజలు కొనియాడడంతోపాటు వారి దాతృత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఇసుకలారీలను పట్టించిన వాసిలి గ్రామస్థులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వాసిలినుండి ప్రతినిత్యం ఇటీవల ఇసుకను యధేచ్ఛగా అక్రమంగా తరలిస్తుండగా గ్రామస్థులు కొందరు భారీలారీలను పోలీసులకు పట్టించారు. కొంతకాలంగా ఇసుకను విచ్చలవిడిగా భారీ లారీలద్వారా తరలిస్తుండగా కొందరు గ్రామస్థులు స్పందించి పోలీసులకు సమాచారమివ్వగా వారు వచ్చి కొన్ని లారీలను పట్టుకొని స్టేషన్‌కు తరలించిన అనంతరం వాటిని వదిలేశారని, దాంతో ఈ దపా స్క్వాడ్ బృందాలకు సమాచారమిచ్చామని, వారు నిఘావేసి 3లారీలను స్వాధీనం చేసుకున్నారని, అందులో ఒక లారీని డ్రైవర్ అధికారుల కళ్ళుగప్పి వెళ్ళి పోయాడని గ్రామస్థులు తెలిపారు. ఇసుకను అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండానే తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, దాంతో తామే చొరవ తీసుకోవాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు.గ్రామసమీపంలో పెన్నా, బొగ్గేరు కలిసే ప్రాంతంనుండి ట్రాక్టర్లద్వారా ముందుగా ఇసుకను ఒక చోటికి తరలించడం, అనంతరం అక్కడనుండి భారీలారీలద్వారా ఇతర రాష్ట్రాలకు తరలించడం గత నెలరోజులుగా సాగుతుందని గ్రామస్థులు తెలిపారు. అధికారులు ఇప్పటికైనా కఠినచర్యలు తీసుకోవాలని, ఇసుక అక్రమంగా తరలకుండా చూడాలని, స్వాధీనం చేసుకున్న లారీలపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## విద్యార్థులకు యూనిఫారం దుస్తులు, నగదు పంపిణీ చేసిన 'కంచి'



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, ప్రాంతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి మంగళవారం మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి గిరిజనకాలనీ పాఠశాలలో విద్యార్థులకు 3జతల యూనిఫారం దుస్తులతోపాటు వాటిని దర్జీవద్ద కుట్టించుకునేందుకు 43200రూపాయల నగదును పంపిణీ చేశారు. అక్కడ గిరిజనుల పిల్లలు యూనిఫారం సమకూర్చుకోలేని పేదరికంతో ఉన్న విషయాన్ని ఉపాధ్యాయులు ఆయన దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన పరమేశ్వరరెడ్డి 36మంది  తమ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు యూనిఫారం దుస్తులు, 43200రూపాయల నగదును సమకూర్చి మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని వాటిని పంపిణీ చేశారు. ఈసందర్భంగా పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యతోనే అందరూ అభివృద్ధి చెందగలరని, ప్రధానంగా గిరిజన విద్యార్థులు చక్కగా చదువుకుంటూ మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అందరు విద్యార్థులు శ్రద్దాసక్తులతో చదివి వృద్ధిలోకి రావాలని కంచి కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకొని ఈ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేయాలని ఆయన సూచించారు. ఈపాఠశాలకు ప్రభుత్వం నుండి సమకూరే సౌకర్యాలతోపాటు ఏదేని సమస్యలు, అవసరాలు ఉంటే తనవంతుగా ఆదుకుంటానని, చేయూతనిస్తానని పరమేశ్వరరెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చలపతిరావు, ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు కె.వి.శేషారెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, ట్రస్ట్ ప్రతినిధి మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, కాలనీవాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును స్వాగతించిన ఆర్డీవో మధులత



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని సోమశిల ప్రాజెక్టు పరిశీలనకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు స్థానిక ఆర్డీవో కె.మధులత ఘన స్వాగతం పలికారు. ఆయనకు ఆర్డీవో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సోమశిలలో చంద్రబాబు నాయుడు కార్యక్రమ ఏర్పాట్లను ఆర్డీవో మధులత ఉదయం నుండే పర్యవేక్షించారు. ఆత్మకూరు ఆర్డీవోగా తనవంతు విధులను నిర్వహించడంతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు స్వాగతం పలికారు. ఆద్యంతం ఆమె కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## నిందితులను ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోల్‌కత్తాలోని డాక్టర్‌పై అత్యాచారం హత్య సంఘటనలో నిందితులను ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ మూలపేట మండల శాఖ పొట్టి శ్రీరాములు బొమ్మ వద్ద మంగళ వారం నిరసన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లోని హిందువులపై అత్యాచారాలు హత్యలు దాడులు ఆలయాల ద్వంసంకు నిరసనగా కూడా బిజెపి కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూలపేట మండల అధ్యక్షులు నాగేందర్ సింగ్, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ మిడతలు రమేష్, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, మహిళా మోర్చా నాయకురాలు నాగలక్ష్మి, మనో శ్రావ్యా, సరస్వతి, డాక్టర్ సుప్రియ, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

## మర్రిపాడులో అధికారులు, ప్రజాప్రతినిధులు డుమ్మా



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో ఉండేటటువంటి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులకు ప్రజాప్రతినిధులకు మధ్య చర్చ జరిగేందుకు ప్రభుత్వాలు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం ఏర్పాటు చేశారు. అయితే ఆ సమావేశానికి హాజరు కావాల్సిన ప్రజాప్రతినిధులు అధికారులు డుమ్మా కొట్టడంతో అది కాస్త మొక్కుబడిగా మారిపోయింది. అందుకు నిదర్శనం మంగళవారం మర్రిపాడులో జరిగిన మండల సర్వసభ్య సమావేశమే నిదర్శనం. మండల ఎంపీపీ గంగవరపు లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి పలు సర్పంచులు ఎంపీటీసీలు హాజరు కాకపోగా అధికారులు కూడా ఏకంగా డుమ్మా కొట్టేశారు. దీంతో ఆ సమావేశం కాస్త వెలవెల బోయింది. పంచాయితీల్లోని సమస్యలను కూడా చర్చించేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో వచ్చిన వారితోనే అటెండెన్స్ రిజిస్టర్లో సంతకాలు చేసి సమావేశాన్ని ముగించేశారు. అయితే అధికారులు మాత్రం సమావేశంలో నిర్వహించాల్సిన అజెండా ప్రకారం వచ్చిన అధికారులతోనే వారి వివరాలు కాగితాల రూపంలో టక టక మని చదివి విరమించారు. ప్రధాన శాఖలైన అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరు కాకపోవడం విశేషం. అధికారులకి సర్పంచులు, ఎంపీటీసీలు మధ్య చర్చ ఎప్పుడైతే జరుగుతుందో అప్పుడే గ్రామాల్లోని సమస్యలు కొంతమేరన్న పరిష్కరించబడతాయి. అలాంటప్పుడు వారే సమావేశాలకు హాజరు కాక చర్చలు జరపకపోతే నష్టపోయేది ప్రజలే కాబట్టి సమావేశానికి హాజరుకాని సర్పంచులు ఎంపీటీసీలకు నోటీసులు, గైర్హాజరైన అధికారులకు మెమోలు జారీ చేస్తే గాని తదుపరి సమావేశానికైనా హాజరవుతారని పలువురు చర్చించుకుంటున్నారు.

# నకిలీ విలేఖరి దందా..

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ నుంచి భారీ మొత్తంలో వసూళ్లు

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ముదివర్తి గ్రామానికి చెందిన ఒక యువకుడు తాను విలేకరులు చెప్పుకుంటూ భారీ మొత్తంలో వసూలు చేస్తున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకెళ్తే.. ముదివర్తి ఇసుక రీచ్ నుంచి ఇసుక తరలింపు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో అక్రమంగా కొందరు ఇసుకను బయట ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీనిని అదునుగా చేసుకున్న స్థానిక యువకుడు తన ద్విచక్ర వాహనంపై ప్రెస్ అనే రాసుకొని తాను విలేకరినంటూ అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల నుంచి భారీ మొత్తంలో వసూలు చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. అయితే ముదివర్తి ఇసుక రీచ్‌కు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో అక్కడి నుంచి అక్రమంగానే ఇసుక ట్రాక్టర్లు రావడంతో చేసేదిలేక ఆ నకిలీ విలేఖరు ఎంత అడిగితే అంత ఇచ్చి అక్కడి నుంచి గుట్టు చప్పుడు కాకుండా ఇసుకను తరలిస్తున్నారు. దీంతో విదిలేని పరిస్థితుల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులు ఆ నకిలీ విలేఖరు దెబ్బకు బంబేలు ఎత్తుతున్నారు. అంతేకాకుండా ఇసుక రీచ్ నుంచి ఎడ్ల బండి సహాయంతో ఇసుకను తోలుకోవచ్చని అనుమతులు ఉన్నప్పటికీ వారి వద్ద నుంచి కూడా ఆ నకిలీ విలేఖరి వసూలు చేస్తున్నట్లు సమాచారం. గతంలో ఆ నకిలీ విలేఖరి గతంలో జనసేన, బిజెపి, టిడిపి, వైఎస్ఆర్సిపిలో ఉంటూ చలామణి అయ్యేవాడు ప్రస్తుతం అతని ఆగడాలను భరించలేని ఆ పార్టీ నాయకులు కూడా అతనిని దూరం పెట్టడంతో ప్రస్తుతం విలేకరుల అంటూ దందాలకు పాల్పడుతున్నాడు. ఆ నకిలీ విలేఖరి ఆగడాలను ఇప్పటికైనా అరికట్టాలని స్థానికులు, బండ్ల యజమానులు పోలీసులను కోరుతున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలో హనుమత్ జయంతి అనంతరం జరిగే వారోత్సవాలలో భాగంగా 12వ మంగళవారం రజక జనసేవా సంఘం వారిచే విశేష పూజలు జరిగాయి. పూజల్లో సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి




రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంజనేయస్వామి దయవల్ల రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని స్వామి దయవల పుష్కలంగా వర్షాలు పడి రాష్ట్రం అంతా బాగుండాలని కోరుకున్నామన్నారు. ఎన్నికల హామీలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. దానిలో భాగంగా చంద్రబాబు శ్రీ సిటీలో 9 ఫ్యాక్టరీలకు శంకుస్థాపన చేశారన్నారు సీఎం షెడ్యూల్లో లేకున్నా చంద్రబాబుని సోమశిలకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆహ్వా నించి డ్యాం మరమ్మతులకు నిధులు కేటాయింపు చేయించారన్నారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పేరిట సెప్టెంబర్ ఐదవ తేదీ జీవన సాఫల్య అవార్డుల ప్రధానం చేస్తున్నట్లు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ నిర్వాకులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా రంగానికి కృషి చేసిన అధ్యాపకులు ప్రధానోపాధ్యాయులు వైద్య సామాజిక సాంస్కృతిక ఇతర వృత్తులలో శిక్షణ ఇస్తున్న గురువులు అవార్డుకు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ఈనెల 28 తేదీలోగా పూర్తి వివరాలు సేవల వివరాలతో దరఖాస్తులు పంపాలని ఎంపికైన వారికి తిరుపతిలో అవార్డు ప్రధానం చేస్తారని వారు తెలిపారు. మరింత సమాచారం కొరకు, దరఖాస్తులను ఈ క్రింది నెంబర్లకు పంపాలని సూచించారు. 9705313061, 9440225924కు పంపాలని వారు తెలిపారు.

## ప్రపంచ దోమల దినోత్సవం




**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో స్థానిక కోపరేటివ్ కాలనీలో మంగళవారం ప్రపంచ దోమల దినోత్సవం విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. హై స్కూల్ విద్యార్థుల తోపాటు ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ప్లగ్ కార్డ్స్‌తో నినాదాలు చేస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. హై స్కూల్ విద్యార్థులందరూ ఆకర్షణమైన చిత్రాలతో దోమలపై అవగాహన కోసం నినాదాలు చేశారు. ఈ ర్యాలీ చుట్టుపక్కల ప్రాంతాల వారు ఎంతో ఆసక్తితో చూశారు. దోమల వలన మనిషికి ప్రాణాంతకరమైన వ్యాధి వస్తుందని, ఈ వ్యాధికి వ్యతిరేకంగా పోరాడడానికి అద్భుతమైన ప్రేరణగా ఈ ర్యాలీ నిలిచిందని, చిరస్మరనియా విజయాన్ని అందించిందని తెలిపారు. అనంతరం వలన వ్యాధులు రాకుండా ఏ విధంగా జాగ్రత్త తీసుకోవాలో వివరించారు.

## చంద్రబాబుకు రాఖీ కట్టిన పులిమిశైలజారెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆత్మకూరుకు చెందిన రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి రాఖీపూర్ణిమ సందర్భంగా



రాఖీకట్టి తన సహోదరత్వాన్ని చాటుకున్నారు. చంద్రబాబునాయుడు సోమశిల పర్యటనకు విచ్చేసిన సందర్భంగా పులిమి శైలజారెడ్డి ఆయన చేతికి రాఖీకట్టి తన సోదరప్రేమను చాటుకోగా ఆయన కూడా సంతృప్తి వ్యక్తం చేసి రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు హెచ్చరికలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం ఉప్పలపాడు గ్రామంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉర్దూ పాఠశాలలను ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించే పోషక ఆహారం నాణ్యతగా రుచిగా ఉండాలని భోజన నిర్వాహకులకు సూచించారు. చిన్నారి విద్యార్థులలో



ఉన్న అభ్యసన ,నైపుణ్య సామర్థ్యాలను పరీక్షించారు. అభ్యసన ఫలవంతంగా ఉండేలా పాఠ్యప్రణాళికలు రూపొందాలని, నిర్మాణాత్మక మూల్యాంకనం జరగాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి నేటి నుంచే కనపర్చాలని తెలిపారు.

## రూరల్ సీఐని కలిసిన టీడీపీ నాయకులు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ టిడిపి మండల ఉపాధ్యక్షుడు వెడిచర్ల వెంకటేశ్వర్లు రూరల్ సీఐ జి.వేణు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు రూరల్ మండల పరిధిలో పలు గ్రామాలలో పలు సమస్యలపై చర్చించారు. ఈ సమస్యలపై సీఐ సానుకూలంగా స్పందించారు. ఈ



కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి

▶ సోమశిల ఎస్ఐ వి.సుబ్బారావు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని సోమశిల ఎస్ఐ వి.సుబ్బారావు గ్రామస్తులకు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో నూతన,రక్షణ చట్టాలు, మహిళలపై లైంగిక దాడులు, చట్టరీత్య చర్యలు, ట్రాఫిక్ నిబంధనలు, అసాంఘిక కార్యక్రమాల నియంత్రణ తదితర విషయాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. పల్లెల్లోని ప్రశాంతత వాతావరణాన్ని ఏ రూపంలోనూ విఘాతం కల్పించిన చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. దొంగతనాలు నేడు తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో ప్రజలు దుకాణాదారులు జాగృతితో మెలగాలన్నారు. గ్రామంలో శాంతిని నెలకొల్పేందుకు సహకరించాలని సూచించారు.

## తహసిల్దార్ కార్యాలయానికి పీఎం చిత్రపటం

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన స్వప్నకు మంగళవారం బీజేపీ నాయకులు కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని అందజేశారు. దేశానికి ప్రధానమంత్రి చేస్తున్నటువంటి సేవలను చర్చించారు. మూడుసార్లు ఏకంగా ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన మోడీ దేశాన్ని అభివృద్ధి స్థాయిలో నడిపించేందుకు కృషి చేస్తున్నారన్నారు. పలు రాష్ట్రాల ప్రజలు ఆయనను ఆశీర్వదించి నడిపించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం కన్వీనర్ కంది మల్లికార్జున్ రెడ్డి, బిజెపి మండల జనరల్ సెక్రటరీ సడ్డా రమేష్ రెడ్డి, మురళి పాల్గొన్నారు.



# సంగం-పెన్నా బ్యారేజీల పేర్ల మార్పు సరికాదు : కాకాణి



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని, సంగం బ్యారేజీకి మేకపాటి గౌతమ్ రెడ్డి బ్యారేజీ, నెల్లూరు బ్యారేజీకి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి బ్యారేజీ అని గత ప్రభుత్వంలో నామకరణం చేసిన విధంగానే కొనసాగించాలని శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా ప్రజల తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం, గత ప్రభుత్వంలో బ్యారేజీలకు పెట్టిన పేర్లను తొలగించడం సరికాదని, బ్యారేజీలకు తిరిగి పాత పేర్లను పునరుద్ధరించాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నెల్లూరు నగరంలో డైకస్ రోడ్డులోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సోమశిల జలాశయానికి తానే ఆద్యుడిగా చంద్రబాబు చెప్పుకోవడం సిగ్గుచేటు అని కాకాని వ్యాఖ్యానించారు. 1995 నుంచి 2004 వరకూ అయన ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఏనాడైనా సమగ్ర సోమశిల గురించి ఆలోచించారా.? మాజీ ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. అప్పట్లో 36 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం ఉండేదని వై.యస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతే సోమశిల సామర్థ్యాన్ని 78 టీఎంసీలకు పెంచారని మాజీ మంత్రి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని కూడా 44 వేల క్యూసెక్కులకు అదనంగా పెంచారని, అప్పట్లో తెలంగాణలోని కాంగ్రెస్ వాదులు దీనిని వ్యతిరేకించినా, వై.యస్. రాజశేఖర్ రెడ్డి ఖాతరు చేయకుండా సాధించారని ఆయన చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా 14 ఏళ్లల్లో ఎప్పుడూ పెన్నార్ డెల్టా ఆధునీకరణ గురించి పట్టించుకోలేదు. నెల్లూరు జిల్లాకు చెందిన సంగం, నెల్లూరు బ్యారేజ్‌ల నిర్మాణాన్ని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పట్టించుకోలేదని దానిని మేమే పూర్తి చేశామని చెప్పడం విరుద్ధంగా ఉందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. సంగం బ్యారేజ్‌కు మంత్రిగా ఉంటూ మరణించిన మేకపాటి గౌతమ్ రెడ్డి పేరును పెడితే, దానిని చంద్రబాబు తొలగించడం దురదృష్టకరమని, నెల్లూరు జిల్లా సాగునీటి రంగంలో విశేష సేవలు అందించిన మాజీ మంత్రి పేరిట నెల్లూరు బ్యారేజ్‌కు పెట్టిన నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరును తొలగించడం అన్యాయమని మాజీ మంత్రి కాకాని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత పేర్లు మార్చడం తప్ప, రైతులకు చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సోమశిల మరమ్మతులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పునాది పడిందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. 1995 నాటి చంద్రబాబుని చూస్తారని ఒకసారి, మారిన చంద్రబాబును చూస్తారని మరోసారి చంద్రబాబు చెప్తున్నాడని, 1995లో చంద్రబాబు ట్రాక్ రికార్డ్ బాగా లేదు, కాబట్టే ప్రజల్లో ఆందోళన కలుగుతోందని కాకాని పేర్కొన్నారు. ఎన్‌టీఆర్ ప్రధాన హామీలైన 2రూపాయలకే కిలో బియ్యం, సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తే, వాటికి చంద్రబాబు తూట్లు పొడిచాడని మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. ఇచ్చిన మాటను తుంగలో తొక్కిన 1995 చంద్రబాబు అంటే ప్రజలు భయపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలపై ప్రజలు అమలు చేస్తాడో, లేదో అని ఆందోళన మొదలైందని మాజీ ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమశిల జలాశయం మరమ్మత్తు పనులను పూర్తి చేయడంతో పాటు, బ్యారేజీలకు గత ప్రభుత్వం నామకరణం చేసిన విధంగా తిరిగి ఆ పేర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఫ్లెక్సీలు కట్టవద్దు.. బొకేలు, శాలువాలు, టపాసులు వద్దు

- ఎక్కడా హంగు, ఆర్భాటాలు వద్దు
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో ఫ్లెక్సీలు కట్టవద్దని, బొకేలు, శాలువాలు టపాసులతో హంగు ఆర్భాటాలు చేయవద్దని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. నెల్లూరు రూరల్ పరిధిలోని 20వ డివిజన్, వనంతోపు సెంటర్‌లో సుమారు 33లక్షల రూపాయల నిధులతో సీసీ డ్రైన్ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఎక్కడపడితే అక్కడ కట్టినదానివల్ల ప్రజలకు, చిన్న చిన్న వ్యాపారస్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. తన కార్యక్రమాలలో ఫ్లెక్సీలు, బొకేలు, శాలువాలు చేసేబదులు పది మందికి అన్నం పెట్టే అన్న కాంటీన్‌లకు విరాళం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేజర్ల మహేష్, క్లస్టర్ ఇంచార్జ్ కంటే సాయిబాబా, టీడీపీ నాయకులు ఖాదర్ బాషా, పోతురాజు రవి, అన్నంగి రమణయ్య, మనుబోలు రవీంద్రారెడ్డి, గంటా డేవిడ్, దిలీప్ రెడ్డి, మధుసూధన రావు, కృష్ణయ్య, నారాయణ, శీనయ్య, కొండయ్య, విష్ణు, శశి, కే హేమ సుందర్ రెడ్డి, భాస్కర్ నాయుడు, దయాకర్ గౌడ్, శ్రీకాంత్, వెంకటేష్, చేజర్ల కవిత, పద్మజ యాదవ్, హెప్సీబా, శిరీష, అల్లం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం




**నెల్లూరు (సిటీ), మేజర్‌న్యూస్ :** కేవలం 5 రూపాయలుతో పేదవాడి కడుపు నింపాలన్న చంద్రబాబు ఆలోచన చాలా గొప్పదని అన్నారు. అక్కడ భోజనం చేస్తున్న వారిని పలుకరించగా స్వర్గీయ ఎన్టీఆర్ పేరు మీద క్యాంటీన్లను ఏర్పాటు చేయడం ఆయనను ఘనంగా స్మరించుకోవడమేనని అన్నారు. గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే దుర్మార్గంగా క్యాంటీన్లను మూసివేసి మా పొట్ట కొట్టారని విమర్శించారు. రుచి, శుచితో క్యాంటీన్ నిర్వహణ వుందన్నారు. కూలీలు, చిరు వ్యాపారులు, చిరుద్యోగులకు ఎంతో ఉపయోగంగా ఉందన్నారు.

## సీఐని కలిసిన జనసేన నాయకులు



**సంగం, మేజర్‌న్యూస్ :** సంగం సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన వేమారెడ్డిని మంగళవారం సంఘం మండల జనసేన నాయకులు మావిళ్ళ ఆనంద్ రావు, మదన్ కుమార్, సాగర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మండలంలోని సమస్యలను సీఐకి తెలియజేశారు.

సూర్య www.suryaa.com

రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1, LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811

## ముడివర్తిలో తాగునీటి ఎద్దడి

- ఎడ్లబండి సహాయంతో నీరు తెచ్చుకుంటున్న వైనం
- కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ఆ కాలనీకి గత మూడు రోజుల నుంచి తాగునీరు అందకపోవటంతో కాలనీలోనే దాదాపు 200 కుటుంబాల వాసులు నానా అవస్థలు పడుతున్నారు. చేసేదిలేక ఎడ్ల బండి మీద నుంచి దాదాపు ఒక కిలోమీటర్ నుంచి డ్రమ్ముల సహాయంతో తాగునీరు తెచ్చుకొని తోటి వారికి కూడా సహాయం చేస్తున్న దయనీయమైన సంఘటన మండలంలోని మొదటి దళితవాడలో వెలుగు చూసింది. ఈ సందర్భంగా స్థానికులు మంగళవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు రోజుల నుంచి తమ కాలానికి తాగునీటి ఎద్దడి నెలకొనిందని కనీస అవసరాలు కూడా నీరు లేక అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన చెందారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు తెలిపిన కూడా తమ కాలనీపై కన్నీటి చూడలేదని వారు వాపోయారు. ఇక చేసేది లేక తమకున్న ఎడ్ల బండి సహాయంతో కిలోమీటర్ల నుంచి డ్రమ్ముల ద్వారా తాగు నీటిని తెచ్చుకుంటున్నామని అంతేకాక తోటి వారికి కూడా వాటిని అందజేసే కాలం గడుపుతున్నామని ఆవేదన చెందారు. కాలనీలో గత మూడు రోజులుగా తాగునీటి ఎద్దడి నెలకొన్న విషయం అధికారులకి ప్రజాప్రతినిధులకు తెలిపిన కూడా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు తమ కాలనీ వైపు చూసి తాగునీటి ఎద్దడిని నివారించాలని వారు కోరారు.

## విడవలూరులో నేత్రదానం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన విడవలూరు వడ్డీ పాలెంకు చెందిన బెల్లంకొండ హరియ్య (55) నేత్రాలను ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం దానం చేశారు. వారి కథనం మేరకు హరయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆయన నేత్రాలను మనసేవా సంస్థ సహకారంతో నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్‌కి దానం చేసినట్లు తెలిపారు. ఈ నేత్రాలను ఐ టెక్నీషియన్ వేణు సేకరించినారు. ఈ కార్యక్రమంలో మనసేవ సంస్థ నిర్వాహకులు దేవెళ్ల శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.